


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 282 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# నాకు సహకరిస్తే నేను నీకు సహకరిస్తా




- పదవుల కోసం వైరం పక్కనపెట్టిన రాజకీయ పార్టీలు
- స్థానిక పరిస్థితుల మేరకు వ్యవహరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఒకచోట భాజపా, భారాస
- మరోచోట భారాస, కాంగ్రెస్ ఏకం
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక



## వికసిత్ భారత్ 2047 లక్ష్యం ఇదే!

- ప్రపంచంలోని టాప్-3ఏఐ
- సూపర్ పవర్స్‌లో భారత్- అదే మా టార్గెట్
- "ప్రపంచంలోని 3 అగ్రశ్రేణి ఏఐ సూపర్ పవర్లలో భారతదేశం ఉండాలి
- వికసిత్ భారత్ 2047 దిశగా సాగుతున్న భారత ప్రయాణంలో ఏఐ ఒక విప్లవాత్మక అవకాశాన్ని సూచిస్తుంది
- ఏఐని వ్యూహాత్మకంగా, జాగ్రత్తగా వినియోగించుకోవడం ద్వారా లోతైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించవచ్చు

# త్వరలో పర్యటిస్తా

## రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటా

### పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి
- జీహెచ్‌ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలపై పలు సూచనలు చేసిన సీఎం
- ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలి
- అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒక సారి ఫీజు వసూలు చేయాలి
- అనధికార అడ్వటైజింగ్ బోర్డు పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి




హైదరాబాద్

హైదరాబాద్‌లోని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. జీహెచ్‌ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం సమీక్ష జరిపారు. హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. - మిగతా3లో

## మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం

- ఏఐ సమ్మిట్‌లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు
- డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా?
- బెంగళూరు టెక్ సమ్మిట్‌ను చూసి నేర్చుకోండి
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు



# ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీ



- హైదరాబాద్ హైటెక్స్‌లో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్
- లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగ నిపుణులను సత్కరించిన సీఎం
- జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును బ్రూస్ లెవిన్‌కు అందించిన రేవంత్‌రెడ్డి
- ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది
- "ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది

హైదరాబాద్

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయో ఆసియా సదస్సును రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు - మిగతా3లో



# మరో మూడు చోట్ల ఎన్నిక వాయిదా

- వాయిదాపడ్డ స్థానాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు
- 2 చోట్ల కాంగ్రెస్‌ను వరించిన అదృష్టం
- వాయిదా పడిన 11 చోట్ల మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు
- పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనలు

హైదరాబాద్

మొదటి రోజు వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఈరోజు కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నాయి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో మంగళవారం రోజు కూడా 3 చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు. - మిగతా3లో





## ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికలు!

- వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలకు మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్!
- తమిళనాడు, అసోం, కేరళ, బంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది



## ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం

- భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయి
- క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయి
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో భేటీలో మోదీ



# తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

- రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంట ముందుగా సెలవు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు
- తెలంగాణలో ఉర్దూ పాఠశాలల సమయాల్లో మార్పులు
- అత్యవసర సేవలు మినహా అందరికీ వర్తింపు
- ప్రార్థనల కోసం ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వాలు



## భారత్‌లో డ్రోన్ల విప్లవం.. 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు

- భారత్‌లో 38,500 దాటిన రిజిస్టర్డ్ డ్రోన్ల సంఖ్య
- 39,890కి చేరిన డీజీసీఏ సర్టిఫైడ్ రిమోట్ పైలట్లు
- 'స్వామిత్వ' పథకం కింద 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ జిల్లా పరిషత్ హై స్కూల్లో మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా చిన్నారులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరుణ రెడ్డి మైసిరెడ్డి నరేష్ అరుణ్ సురేష్ చిరంజీవి ఏర్వ మహేష్ నేత,మధు,కృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**వరుసగా రెండో రోజూ నిలిచిన ప్రక్రియ..**

**రాళ్ల దాడిలో మంత్రి కారు ధ్వంసం..**

**కోరం ఉన్నా ఎన్నిక నిలిపివేత..బీఆర్ఎస్,సీపీఐ నిరసన**





**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీలో విజయం సాధించిన అభ్యర్థులు ప్రమాణ స్వీకారోత్సవం చేసినప్పటికీ, చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు ఉద్రిక్త పరిస్థితుల కారణంగా వరుసగా రెండో రోజు వాయిదా పడ్డాయి. సోమవారం కోరం లేక ఎన్నిక వాయిదా పడగా, మంగళవారం అన్ని పార్టీల కౌన్సిలర్లు సమావేశానికి హాజరైనప్పటికీ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో అధికారులు ఎన్నికను నిలిపివేశారు.ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మంచిర్యాల ఎంపీ వంశీ కృష్ణ,కార్మికమైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లికి వస్తున్న సమయంలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రయాణిస్తున్న వాహనం ధ్వంసమైంది.దీంతో ఒక్కసారిగా పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పరస్పరం రాళ్ల దాడులకు పాల్పడ్డారు.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీ ఛార్జీ నిర్వహించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఉన్నత పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.ఈ ఘర్షణల్లో జైపూర్ ఏసీపీ గన్‌మ్యాన్‌కు,పలువురు కానిస్టేబుళ్లకు అలాగే కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమావేశం నుంచి నిష్క్రమించిన మంత్రి,ఎంపీ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న సమయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీ కృష్ణ సమావేశం నుంచి నేరుగా వెళ్లిపోయారు. అధికారికంగా ఎన్నిక వాయిదా రెండో రోజు సమావేశానికి కోరం ఉన్నప్పటికీ సభ్యుల మధ్య తోపులాటలు, దాడుల కారణంగా ఎన్నికను వాయిదా వేయాల్సి వచ్చిందని ఎన్నికల ప్రత్యేకాధికారి,మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ తెలిపారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత ఎన్నికల తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించాలని నిరసన కోరం ఉన్నా అధికారులు కావాలనే ఎన్నికను వాయిదా వేశారని బీఆర్ఎస్,సీపీఐ సభ్యులు ఆరోపించారు. మంత్రి మెప్పు కోసమే ఎన్నిక నిలిపివేశారంటూ మున్సిపల్ కార్యాలయంలోనే నిరసనకు దిగారు.వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాలని,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్య..





**మందమర్రి,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది కిరాయి ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరి వేసుకొని బంగారి పావని (24)వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని విద్యానగర్ లో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు,స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలం ఆకెన్ పల్లి గ్రామానికి చెందిన పావనికి 6 సం,,క్రితం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన బంగారు సతీష్ తో వివాహం కాగా వారికి కూతురు,కుమారుడు ఉన్నారు. భర్తతో గొడవల మూలంగా గత రెండు సం,,గా మృతురాలు తన కూతురు కుమారుడితో కలసి తన తల్లి దగ్గర నివసిస్తుంది.ఈ క్రమంలో తన క్లాస్ మేట్ అయిన ఠాకూర్ సంగ్రామ్ సింగ్ తో చనువుగా ఉంటూ ఇద్దరు పెళ్లి చేసుకునేందుకు నిర్ణయించుకొని గత 15 రోజులుగా విద్యానగర్ లో కిరాయి ఇంట్లో నివసిస్తున్నారు.సంగ్రామ్ సింగ్ పని నిమిత్తం బయటకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేక పోవడంతో ఇంట్లో ఇనుప రాడ్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఇదిలా ఉండగా మృతురాలు సంగ్రామ్ సింగ్ తో కలిసి గత 4రోజుల క్రితం తన తల్లి దగ్గరికి వెళ్లగా,మీ పిల్లలను తీసుకు వెళ్ళాలని తల్లి కోరడంతో సంగ్రామ్ సింగ్ ఒప్పు కోక పోవడంతో మృతురాలు తీవ్రంగా కలత చెందిందన్నారు.మానసిక వేదనతోనే ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లి తోకల ముత్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**రామాయంపేట, ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాయలపూర్ గ్రామానికి చెందిన టంకరి సత్యమ్మ మృతి చెందడంతో ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మాట్లాడుతూ. గ్రామంలో పేదలు,నిరుపేదలు మృతి చెందిన సందర్భాల్లో వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని తెలిపారు. గ్రామస్థుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టంకరి తిరుమలయ్య,ఎడ్ల ఎలిషా, లాజర్,ఉప్పర్ నర్సింలు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు





**మందమర్రి,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పులిమడుగు, మందమర్రి (వి), కాసిపేట మండలంలోని మామిడి గూడెం ధర్మారం,సోమగూడెం తండాలలో సేవాలాల్ రథయాత్ర నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహారాజు సేవాస్ఫూర్తిని స్మరించుకున్నారు. రథయాత్రకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అవసరమైన ఏర్పాట్లన్నీ నిర్వాహకులు సమర్థంగా నిర్వహించగా, పాల్గొన్నవారు వేడుకల వైభవాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మ జాగరణ జిల్లా ప్రముఖ్ ఇప్ప లచ్చయ్య మాట్లాడుతూ. బంజారా సమాజానికి మార్గదర్శకుడు,హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేసిన గొప్ప మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.చిన్ననాటి నుండే జగదాంబ భక్తుడిగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ గోవుల సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారని,బంజారా జాతిని ఆపదల నుంచి రక్షించేందుకు పాటించాల్సిన ఆచారాలు పూజించాల్సిన దేవతల గురించి దేశమంతా తిరిగి ప్రచారం చేశాడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజకుమార్, ధర్మజాగరణ మండల ప్రముఖులు రామటెంకి పోశం పైడిమల్ల అరుణ్ కుమార్,కుప్పాల శ్రీనివాస్,సంకూరి శ్రీనివాస్ సదానందం సర్పంచులు పాల్గొన్నారు.

## నేడు గోదావరిఖనిలో ఐదు గంటలు కరెంట్ కట్



**రామగుండం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** రోడ్డు వేడల్పులో భాగంగా లైన్ల మార్పిడి వల్ల. గోదావరిఖని రాంనగర్ ఫీడర్ లోనీ సంజయ్ నగర్, రాంనగర్,సీతానగర్, మల్లిఖార్జున్ నగర్, వినోభానగర్,లెనిన్ నగర్ లతో పాటుగా,విఠల్ నగర్ ఫీడర్‌లోని భగత్ సింగ్ నగర్, పైవింక్ల యిన్ ఏరియా పరుశురాంనగర్ జవహర్ నగర్,తిలక్ నగర్,విఠల్ నగర్,7 బికాలనీ,సిక్ హస్పటల్ ఏరియా పోస్టాఫీసు ఏరియా,రవీంద్ర నగర్ లలో ఈనెల18వ తేదీ (బుధవారం) ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ గోదావరిఖని వెస్ట్ సెక్షన్ ఎఇ కె.నారాయణ కోరారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**కొల్చారం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కొల్చారంలో మంగళవారం కేసీఆర్ మాజీ సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కెసిఆర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ గురించి ఎన్నో ఉద్యమాలు చేసి పదవులకు స్వస్తి చెప్పి తెలంగాణ తెచ్చిన యోధుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి రైతు బంధు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. మంగళవారం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను కొల్చారం మండల గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కొల్చారం గ్రామ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ గౌడ్,కొల్చారం మండల జనరల్ సెక్రటరీ కృష్ణ, అంజనిపుత్ర,యువత అధ్యక్షులు వార్డ్ మెంబర్ వనమాల శ్రీధర్,కొల్చారం మాజీ సర్పంచ్ కరెంట్ రాజాగౌడ్,కొల్చారం ఉపసర్పంచ్ కోరంపల్లి గోపి, మాజీ ఉపసర్పంచ్ చెన్నయ్య,కొల్చారం వార్డు సభ్యులు చింతల కృష్ణ,నేరెళ్ల సత్యనారాయణ గడ్డం యాదగిరి,ఎర్రోళ్ల శ్రీను,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాంద్ర వెంకటేశం,శ్రీను,గ్యాస్ కృష్ణ భాస్కర్,ప్రవీణ్, భద్ర దోమకొండ సత్యం సుదర్శన్ బల్లి షేకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గగన్ పహాడ్ దర్గా బాబా ఫరీదుద్దీన్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మత సామరస్యానికి దర్గా ఉత్సవాలు ప్రతీకలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని బాబా వారిని కోరుకున్నట్లు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. గగన్ పహాడ్ దర్గాలో అత్యంత వైభవంగా జరుగుతున్న హజరత్ బాబా ఫరీదుద్దీన్ (రహ్మతుల్లా అలైహి)ఉర్సు షరీఫ్ ఉత్సవాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఫిబ్రవరి 16,17 వ తేదీలలో జరుగుతున్న ఈవార్షిక ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే దర్గాను సందర్శించి,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సరికొండ వెంకటేశ్,రాజు,సన్నావుల వికలాంగుల సమస్య అధ్యక్షులు మహబూబ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహా నాయకుడు కేసీఆర్'

## రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన గొప్ప వ్యక్తి కేసీఆర్..

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

## పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్










**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కలను ఎన్నో కష్టనష్టాలు ఓర్చి సాధించారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మంగళవారం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులు,కూలీలు,పాదచారులకు అన్నదానం చేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ. కేసీఆర్ వ్యక్తి కాదని,కోట్ల తెలంగాణ గుండెల ధ్వని అని వివరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ప్రాణత్యాగాలకు సిద్ధమై ఉద్యమాన్ని నడిపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలకు సిద్ధమై, తన్ను తాను మరిచి, లక్షలాది మంది తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను తన ఊపిరిలో మోసుకెళ్లిన గొప్ప నాయకుడు అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ కల అసాధ్యం అని అనుకున్న సమయంలో, ఉద్యమాన్ని ఆ దిశగా మార్చిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎండలో నడిచిన అడుగులు,కళ్లల్లో దాచుకున్న కలలు గొంతు చిట్లినా ఆగని గర్జన..ప్రతి సభలో ఆయన మాట ఒక్కటే అని వ్యాఖ్యానించారు. తెలంగాణ అంటే పేదరికం కాదు, తెలంగాణ అంటే అభివృద్ధి, గౌరవం, ఆత్మవిశ్వాసం అని దేశానికి చాటి చెప్పారు.రోజువారి కూలీలు, కార్మికులు,పాదచారులు అక్కడే వేసిన స్టేజి వద్ద సౌండ్ బాక్స్ లలో పాటను వింటూ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,రమేష్ ముదిరాజ్,లక్ష్మీ రాజ్ రాముయాదవ్ రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్ గుమ్మడి కుమార్, ఈర్లపల్లి ప్రవీణ్,జి రాజు భాస్కర్ నేత,అరుణ రెడ్డి బాల్ రాజ్ యాదవ్ ఉప్పల్ శీను సునీల్ మల్లేష్ నేత వెంకటరమణ ఈశ్వర్ నరేష్ యోగి ప్రవీణ్ సన్నీ పోతురాజు రమేష్ బొంబాయి రవి చిరంజీవి సురేష్ ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ నరేష్ యాదవ్ మహేష్ నేత,బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేట నాగాలయం రాజరాజేశ్వర దేవాలయంలో రథోత్సవం



ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ



**రాయికల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామం శ్రీరాజ రాజేశ్వర నాగాలయంలో జాతర ఉత్సవాల్లో భాగంగా నేడు "రథోత్సవం"వైభవంగా జరిగింది. ఇట్టి రథోత్సవం కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనర్ నాయిని సుప్రియ జాతరను పర్యవేక్షించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. జతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రాయికల్ ఎస్.ఐ సుధీర్ రావు తగు బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యార్థం వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో కార్యనిర్వహనాధికారి విక్రమ్, ఆలయ చైర్మన్ దానవేని రాము ధర్మకర్తలు ముక్కెర లక్ష్మీ-ముత్యం,పల్లపు వెంకట్ ఎన్నమనేని సతన్న, దశమందం లచ్చన్న,పోతవేని సత్తన్న అర్చకులు: చెఅకు రాజేశ్వరశర్మ,కొత్తపేట సర్పంచ్,మీనుగు రాజగంగు,ఒడ్డేర కాలనీ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్,మూటపెల్లి సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, దేవాదాయశాఖ సిబ్బంది పెడివేల్లి నర్సయ్య, కె.రవీందర్ జి.శివకేశవ్ జి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ పెద్ద చెరువు కట్టపై గంగమ్మ దేవాలయంలో ఈనెల 19న శివపార్వతుల కళ్యాణం అన్న ప్రసాదం..



**రాయికల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పెద్ద చెరువు కట్టపై గల శ్రీ గంగమ్మ ఆలయంలో శ్రీగంగమ్మ సమేత శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఈనెల19 గురువారం ఉదయం 7:30కు గణపతి పూజ పుణ్యవచనము అభిషేకం,మంట ఆరాధనసా శ్రీగంగమ్మ సమేత శివపార్వతుల కళ్యాణం, అన్న ప్రసాదన వితరణ నిర్వహించడం జరుగుతుందని పిలుపునిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని,20వ తేదీన శుక్రవారం బోనాల పండుగ జరుగును అధిక సంఖ్యలో పాల్గొనాలని, భక్తులకు రాయికల్ గంగపుత్ర సంఘాలు తెలిపారు

## రాయికల్ మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిలర్ గా ఎలిగేటి లతికాఅనిల్ ప్రమాణ స్వీకారోత్సవం..




**రాయికల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన ఎలిగేటి లతిక అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా లతికా మాట్లాడుతూ మా వార్డులో దాదాపు 80 శాతం సిమెంట్ రోడ్డు పూర్తి అయిందని,ఇంకా 20 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.పాత హనుమాన్ దేవాలయం వద్ద నుండి రామన్నపేట జనార్ధన్ ఇంటి వరకు అలాగే దువ్వ నవీన్ ఇంటి నుండి వెలుమా నారాయణరెడ్డి ఇంటి వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తామన,అలాగే నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అందరికీ నా శిరస్సు వశీచి పాదాభివందనం చేస్తానని తెలిపారు. ఎల్లవేళలా ఏడో వార్డు ప్రజలకు ముఖ్యంగా కేశవ యూత్ సభ్యులకు అందుబాటులో ఉంటానని,ఏ సమస్య ఉన్న చెప్పుకోవాలని సూచించారు.

## కిష్టపూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** ఎవరు అవును అన్న కాదన్నా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతిపిత అని మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్ కిష్టాపూర్ డివిజన్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుడుం గణేశ్ మాట్లాడుతూ...యావత్తు తెలంగాణ ప్రజల ఆశీర్వదింతో మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడు అని అన్నారు. భగవంతుడు కేసీఆర్ కి నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో పవన్ రజనీకాంత్ ఇవాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతికి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** భారత జాతి ముద్దుబిడ్డ వీరత్వం పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా జయంతి రోజును తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దాడి జగదీష్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉద్దాడి జగదీష్ కుమార్ మాట్లాడుతూ. క్రీస్తు శకం1630 ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్‌లోని శివనీర్ కోటలో జిజియాబాయ్ శివాజీ జన్మించారన్నారు. ఆయన తల్లి క్షత్రియ వంశీయు రాలు యని శివాజీ పుట్టకముందే పుట్టిన వారంతా చనిపోవడంతో ఆమె శివపార్వతులను పూజించగా అప్పుడు పుట్టిన బిడ్డ క్షేమంగా ఉన్నాడని దీంతో ఆయనకు శివాజీ అనే పేరు పెట్టారని తెలిపారు.స్వరాజ్యంను సాధించడం కోసం తన ప్రాణాలు సైతం దేశం కోసం అర్పించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని,అయన జయంతిని దేశ మంతట ఎంతో పండుగలా చేసుకుంటారు కావున ఆ రోజున తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఉద్దాడి జగదీష్ కుమార్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసిన పూడూరి జితేందర్‌రెడ్డి

### కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటర్ ప్లాంట్ ప్రారంభం..

### ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి







**ఉప్పల్,ఫిబ్రవరి17 (సూర్య రేఖ)** ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్‌రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) ముందుకొచ్చారు.విద్యార్థుల కోసం 500లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిబీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,ల చేతుల మీదుగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు,ప్రిన్సిపల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సొంతంగా వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసినందుకు పూడూరి జితేందర్‌రెడ్డిని వారు అభినందించారు. ప్రజాసేవలో ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు.

**-ఘనంగా కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు..**

ఉప్పల్‌లోని కూరగాయల మార్కెట్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జిరాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై కేక్ కట్ చేశారు.కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు మహిళా నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములు కండి






### ఎంపీడీవో షేక్ అఫ్జల్

**ధన్వాడ,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**వార్డు సభ్యులందరూ తమ తమ గ్రామాల్లో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ధన్వాడ ఎంపీడీవో షేక్ అఫ్జల్ అన్నారు.ధన్వాడ రైతు వేదికలో మంగళవారం మండల స్థాయి వార్డ్ మెంబర్లకు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ ఆదేశాలతో ఐదు రోజులపాటు వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.వార్డు సభ్యులు ఈశిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు విధులపై తెలుసుకొని ముందుకు పోవాలని ఎంపీడీవో సూచించారు పంచాయతీ రాజ్ చట్టాలకు సంబంధించిన ప్రతి అంశం ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఏమిటో శిక్షణలో వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య సూపరిండెంట్ శోభరాణి.. ట్రైనింగ్ అధికారులు ధన్వాడ గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు తిరుపతిరెడ్డి శ్రీనివాస్ తో పాటుగా పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గంలో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించకా

### బీఆర్ఎస్ కార్యకర్తలకు అధికారం అప్పగించడం ఎంతవరకు సమంజసం.?

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** నిజమైన కాంగ్రెస్ కార్యకర్తకు జగిత్యాల్ మున్సిపాల్ చైర్పర్సన్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పడం జరిగింది.కానీ మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి సీమండ్ల వాణి శ్రీనివాస్ లకు చైర్మన్ పదవి ఇవ్వడం ఎశీతవరకు సమంజసం కాంగ్రెస్ కార్యకర్తకు దక్కని మనం గెలిచి బీఆర్ఎస్ అభ్యర్థిని చైర్పర్సన్ చేయడం ఎశీతవరకు సమంజసం అని కాంగ్రెస్ అధిష్టాన వర్గాన్ని ప్రశ్నించారు.గత ఎనిమిది నెలల నుండి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పంగా కూడా కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఏమి చూసి టికెట్ పంపిణీలు చేస్తున్నారు.తెలవదు డబ్బుకు అమ్ముడుపోతున్నారా ఎందుకు నేను కాంగ్రెస్ కార్యకర్తలు నిజమైన కార్యకర్తలు ఉన్నారు.వాళ్ళకి ఇవ్వండి అని చెప్పగా వినడం లేదని వారి మాటను తప్పుగా భావించక జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజశీగి నశీదయ్యతో బీఫామ్ జగిత్యాల ఎన్నికల అధికారికి పంపి నా కార్యకర్తలను మోసం చేసారు.ఆది ఎలా జీర్ణించుకోవాలి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను విడిచి బిఆర్ఎస్ కార్యకర్తలకు మీరు చైర్పర్సన్ ఇస్తారా ఇదేనా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చూడగలుగుతామా మోసాలు చేస్తున్న పట్టించుకోకుండా,ఇలా కార్యకర్తల మీద కక్ష తీర్చుకోవడం,కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలా చేయడం బాగా లేదు పార్టీ కార్యకర్తలు దొరుకుతారా పార్టీకి పూల స్తంభాలాంటి కార్యకర్తలు వారికి మనమేమి ఇచ్చే సేవ చేస్తాం వచ్చిన అవకాశాలను బిఆర్ఎస్ పార్టీకి ఇవ్వడం కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేయడం అయితే ఎలా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అయన కింద నేను పని చేయాలా చెప్పండి అని విలేకరులను ప్రశ్నించారు.నేను పార్టీ మారుతున్నానని ఎంతో మంది నాకు ఫోన్ చేస్తున్నారు.నా పార్టీ కాంగ్రెస్ నేను కాంగ్రెస్ వాదిని అవసరానికి వాడుకునే పార్టీలో నేను లేను నిజమైన కాంగ్రెస్ వాదిగా నేను ప్రజలకు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు తోడుగా ఉంటా.. కార్యకర్తలారా మీరు భయపడకండి,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు తొందరలోనే ఉన్నాయి. దానికి పార్టీ కార్యకర్తలంతా ముందుండి నడిపించాలి,మన కాంగ్రెస్ కార్యకర్తలకు నేను చెప్పేది.ఏందంటే మీకు కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలు లకు గుర్తింపు లేదని బాధగా ఉంది.

## ధన్వాడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**ధన్వాడ,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**మండల కేంద్రమైన ధన్వాడలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రోడ్డు వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి సుధీర్ కుమార్,మందిపల్లి సర్పంచ్ సురేందర్ రెడ్డి మండల ప్రధానకార్యదర్శి చాకలి చంద్రశేఖర్,సునీల్ రెడ్డి, శివారెడ్డి,గండి బాలరాజ్,గౌని శ్రీనివాసులు,వడ్ల శాంతికుమార్,ఎండి మహమ్మద్ రఫీ, కృష్ణదాస్, పలువురు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్సీ ఏల్ రమణ,జడ్పీపిపి మాజీ అధ్యక్షురాలు దావ వసంత



**రాయికల్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పీఠాన్ని భారతీయ రాష్ట్ర సమితి రెండవసారి చైర్ పర్సన్ కట్కం రవిశీదర్ ఎన్నికయ్యారు.వైస్ చైర్ పర్సన్ గా తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు.మూడు సీట్లున్న ఎలిగేటిలతికా అనిల్,కట్కామ్ రవీందర్, తురుగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,బిఆర్ఎస్ రాజకీయ చక్రం తిప్పిన ఎల్ రమణ ఎమ్మెల్సీ కాంగ్రెస్,కు మూడు సీట్లున్న రాకేష్ నాయక్ పల్లికొండ గంగాధర్ మచ్చగంగ లక్ష్మి ఇండిపెండెంట్గా ఉన్న బత్తిని మహేశ్వరి నాగరాజు,లతో పొత్తుతో గులాబీ పీఠాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్సీ ఎల్ రమణ,జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావా వసంత ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించి పూల మాలలు సాల్వాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంచి పరిపాలన అందించాలని ప్రజలకు అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు.

## బస్సులు నడపాలని డిఎం కు వినతి



**నిజాంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్,నందగోకుల్ నగరం, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని మంగళవారం డీఎం కార్యాలయంలో సర్పంచులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాల నుండి తమ గ్రామాలకు బస్సుసౌకర్యం లేదని,దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, గ్రామాల మీదుగా బస్సులు నడిపించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,లు భానుప్రకాష్ రెడ్డి,సుశీలసురేష్,అంజమ్మ లక్ష్మాగౌడ్,ఉపసర్పంచ్ మ్యాదరి కుమార్,మాజీ ఎంపీటీసీ రవి,ఉడెపు కృష్ణ, పిట్ల రమేష్,చాకలి స్వామి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ డాక్టర్ మృతి



**ధన్వాడ,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో ప్రైవేట్ డాక్టర్ కేంచే సుదర్శన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి ...సోమవారం రాత్రి సుదర్శన్ బైక్ పై ఇంటికి వెళు తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టడంతో సుదర్శన్ తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటనలో గాయపడ్డ సుదర్శన్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# బీఆర్ఎస్ నేత జల్లిమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మున్సిపల్ కార్మికులకు చీరలు,పండ్ల పంపిణీ..**

**హాజరైన మాజీ కార్పొరేటర్ బన్నాల**





**ఉప్పల్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)**చిలుకానగర్ డివిజన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ హాజరయ్యారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు కులసంఘాలు, కాలనీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి,కేసీఆర్ దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు బట్టలు,పండ్లు పంపిణీ, ప్రజలకు మిఠాయిలు పంచుతూ,సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో పోయిన మొబైల్ లభ్యం..



**కొల్చారం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** ఏడుపాయల వన దుర్గమాత ఆలయ ప్రాంగణంలో సదాశివ పేట మండలం నాసన్‌పల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ఆశ్రయించి ఫిర్యాదు నమోదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా మంగళవారం ఆ మొబైల్ ఫోన్ లభ్యమైంది. అనంతరం రాములును పిలిపించి, మెదక్ రూరల్ సీఐ జార్జ్ మరియు డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా మొబైల్‌ను అప్పగించారు.

## బోరు బావి తవ్వించినతాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్త...



**శివంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** శివ్వంపేట మండలంలో బిక్యాతాండ గ్రామపంచాయతీ సిత్యాతండాలో మంచినీటి సమస్య ఉందని ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త దృష్టికీ తీసుకుపోవడం జరిగింది. తాను వెంటనే స్పందించి వారి సొంత నిధుల నుండి బోరు బావి తవ్వించడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ...మంచినీటి సమస్య ఇబ్బంది రాకుండా నా వంతు కృషి చేస్తానని,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనవత్ విజయ నాయక్,ఉపసర్పంచ్ దేవరాజ్ నాయక్,ఆరో వార్డ్ మెంబర్ శారద గోపాల్ నాయక్,మాజీ వార్డ్ కిషన్ నాయక్,సుశీల సురేష్ నాయక్ గ్రామపార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్,మాజీ వార్డ్ మెంబర్ సుశీల రవినాయక్, మాజీ వార్డ్ మెంబర్ పింకు నాయక్,రాజునాయక్, వేణు నాయక్,దేవుల నాయక్ బిక్యనాయక్ సురేష్ నాయక్ లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో ఆధిపత్య వర్గాల మార్క్ రాజకీయం.!

**రెండు మున్సిపాలిటీలలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు దక్కని పుర పీఠం..**

**అగ్రకుల రాజకీయాల గురించి మాట్లాడే ఎంపీ డీకే అరుణకు ఎస్సీ వర్గాలు గుర్తుకులేరా.?**

**ఓటు బ్యాంకు కోసం వాడుకొని వదిలెయ్యడమే బీజేపీ,కాంగ్రెస్ నైజం..**

**సామాజిక న్యాయం పేరుతో 70ఏండ్ల నుండి మోసం చేస్తున్న ఆధిపత్య పార్టీలు..**

**బహుజనుల సొంత పార్టీ బీఎస్పీని బలపరిస్తేనే బహుజన వర్గాలకు న్యాయం..**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్**



**ధన్వాడ ఫిబ్రవరి17(సూర్యరేఖ)**ఎస్సీ,ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకు కోసం బీజేపీ కాంగ్రెస్ పార్టీలు వాడుకుంటున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలోని మక్తల్,నారాయణపేట మున్సిపాలిటీ ఛైర్మన్,వైస్ చైర్మన్ పదవుల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ఏ ఒక్కటి దక్కకపోవడం అంటే పేట జిల్లాలో ఆధిపత్య బీజేపీ కాంగ్రెస్ పార్టీల మార్క్ రాజకీయాలకు నిదర్శనమన్నారు. మున్సిపాలిటీ లుగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ఒక్కసారి కూడా రిజర్వ్ కాలేదని,సామాజిక న్యాయం అంటూ నిత్యం ప్రజల్ని మభ్యపెడుతున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు ఇది కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆధిపత్య కుల రాజకీయాల గురించి మాట్లాడే ఎంపీ డీకే అరుణకు ఎస్సీ,ఎస్టీ వర్గాల నాయకులు గుర్తు లేరా.?అని విమర్శించారు. బహుజనులకు న్యాయం జరగాలంటే బహుజనుల సొంత పార్టీ బీఎస్పీని బలపరచాలన్నారు.

# నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో టెన్త్ ప్రిఫైనల్ పరీక్షలు 24వరకు కొనసాగింపు



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో10వ తరగతి విద్యార్థులకు నేటి (మంగళవారం) నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఈనెల 24 వరకు కొనసాగనున్నాయి. మార్చి14 నుంచి10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎసిసి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగించనున్నారు. అయితే ఫిజిక్స్, బయలాజీ పరీక్షలను మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఫస్ట్ లాంగ్వేజ్,18న సెకండ్ లాంగ్వేజ్,19న థర్డ్ లాంగ్వేజ్, 20న గణితం పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 21న ఫిజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు,ఈ నెల 23న బయాలాజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ నెల 24న సోషల్ స్టడీస్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. మార్చి14 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎసిసి వార్షిక పరీక్షలకు 5.06 లక్షల మంది విద్యార్థులు ఫీజును చెల్లించినట్టు అధికారులు తెలిపారు.

## కన్నతండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె..



**నిజాంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన పల్లేరు బాలరాజు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం అర్ధరాత్రి మరణించడం జరిగింది. బాలరాజుకు ముగ్గురు ఆడబిడ్డలు కావడం వారసుడు లేకపోవడంతో తన పెద్ద కూతురు బాలమణి తలకొరివి పెట్టడానికి ముందుకు వచ్చింది. మగ సంతానం లేకపోతే ఏంటి నేను లేనా అని ముందుకు వచ్చిన బాలమణి,ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. ఈ రోజుల్లో వారసుడు ఉన్న తల్లిదండ్రులను మంచిగా చూస్తారని నమ్మకం లేకుండా పోయింది. కొడుకు కన్నా కూతురే మిన్న అనేదానికి ఇదొక నిదర్శనం అంతిమ సంస్కారం నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది.

## నూతన సొసైటీ ఏర్పాటు కోసం డిసిఓకు వినతి..



**నిజాంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ నగరం నందగోకుల్ గ్రామాలకు నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని గ్రామాల సర్పంచులు మంగళవారం డిసిఓ కరుణాకర్ కు వినతి పత్రాన్ని అందించారు. మూడు గ్రామాలకు సంబంధించి సొసైటీ లేకపోవడం వల్ల రామాయంపేట సొసైటీపై ఆధార పడవలసి వస్తుందని తమ సొసైటీ తమకు ఏర్పాటు చేయాలని అధికారికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో భానుప్రకాష్ రెడ్డి,నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్,సుశీల సురేష్ మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు,ఉడెపు కృష్ణ,లింగం, లింగంగౌడ్ రవి కుమార్,తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన నేర్ధం భాస్కర్ గౌడ్

**గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటిన నేర్ధం**



**ఉప్పల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, ఉప్పల్ అసెంబ్లీ బీసీ జేఏసీ నేత,నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కని నాటారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన ఉద్యమం చూపిన పట్టుదల నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,రైతు సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలలో కీలక మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. కేసీఆర్ కు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరారు.

## కాగిత లక్ష్మణ్ రావుకీ పుష్పాంజలి ఘటించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి,కల్లూరు మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్



**ఖమ్మం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీలోని పుల్లయ్య బంజారకు చెందిన కాకిత లక్ష్మణరావు ఆకస్మికంగా పరమ పదించడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు,మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వారి గృహానికి వెళ్లి లక్ష్మణరావు పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి..వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# చల్మెడలో గ్రూప్-1అధికారుల సందర్శన





**నిజాంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామాన్ని గ్రూప్-1ట్రైనీ అధికారులు సందర్శించారు.వీరిలో డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ,మున్సిపల్ కమిషనర్,ఎక్సైజ్ డీఎస్పీస్థాయి అధికారులు ఉన్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గంతో భేటీ అయి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రాత్రి గ్రామంలోనే బస చేసి,తిరిగి వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ పర్యటనతో గ్రామస్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది. గ్రామానికి వచ్చిన గ్రూప్ 1 అధికారులను గ్రామపంచాయతీ పాలకవర్గం పుష్పగుచ్చాలు మంగళహారలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్ఐ ప్రీతి గ్రామ పాలనాధికారి స్వప్న గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఉపసర్పంచ్ ఆకుల మహేందర్ కార్యదర్శులు వెంకట నరసింహారెడ్డి అరిఫ్ ఉస్సేన్ భాగ్యలక్ష్మి రాము ఎస్బి కానిస్టేబుల్ కుమార్ గ్రామస్తులు బొమ్మన శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి మధు ఏఈఓ శ్రీలత, అంగన్వాడి టీచర్లు ఆశావర్కర్లు వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సారూ కెసిఆర్ ఏ కావాలంటున్న తెలంగాణ ప్రజలు





**ఘనంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు..**

**నిజాంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంతో పాటు మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ఆవం ణలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు72వ జన్మదినం సందర్భంగా నిజాంపేట,నందిగామ గ్రామ బీఆర్ఎస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలని,యావత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కేసీఆర్ తెలంగాణ జాతిపిత ఎవరికి విమర్శించిన కాంగ్రెస్ నాయకుల్లారా కేసీఆర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు. రానున్నది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని కెసిఆర్ చేసినటువంటి సంక్షేమ పథకాలను ప్రజలు మర్చిపోలేరన్నారు. రానున్న జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తామని వారు దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడులు శ్రీనివాస్ గౌడ్,చల్మేటి నాగరాజు,మాజీ ఎంపీపీ బిజ్జాసంపత్,మాజీ సర్పంచ్ సంగు స్వామి,రెడ్డి శెట్టి రవీందర్,మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిఆర్ఎస్వి అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,రాములుగౌడ్ నాయిని లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గెల్లు రాజ్యం,భాజ తిరుమల్,గుర్రం కృష్ణగౌడ్ ఆకుల రాములు స్వామి,నరేందర్,శివ,తిరుమల గౌడ్ మల్లేశం,రాగుల బాబు,రాజుగౌడ్,ప్రణయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సండ్ర నాయకత్వంలో కేక్ కట్ చేసి,స్వీట్స్ పంచి, రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**





**ఖమ్మం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యోధుడు,రాష్ట్ర సాధకులు,తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ (కల్వకుంట్ల చంద్రశేఖర రావు) జన్మదిన వేడుకలు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి, ప్రభుత్వ వైద్యశాలలో పాలు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,జరిగిన అభివృద్ధి దేశానికే దిక్సూచిగా నిలిచాయాని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న విధానాలకు ప్రజలు వ్యత్యాసం ఇప్పటికే గ్రహించారని,రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య సారథ్యంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిచేయని అన్నారు.నిన్న మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సైనికులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని అభినందించారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఎవ్వరు కృంగిపోవద్దని అన్నారు.రాబోవు అసెంబ్లీ ఎన్నికలనాటికి పార్టీ కేడర్ మరింత శక్తిని కూడగట్టుకుని ముందుకు సాగాలని విజ్ఞాప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా అజయ్ కుమార్,డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ,కాటంనేని వెంకటేశ్వరరావు,కల్లూరునూతన మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టణ మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంగా పాల్గొని జై కెసిఆర్ జై కెటిఆర్,జైసండ్ర నినాదాలు చేస్తూ నినదించారు.

# టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్.. 23 మంది విదేశీయుల అదుపు,అక్రమ వస్తువుల స్వాధీనం..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**టోలి చౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారామౌంట్ కాలనీలో (గేట్ నం.1నుండి4)వరకు హకీంపేట కుంట ప్రాంతాలలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడాం జరిగింది.ఆపరేషన్ వివరాలలోకి వెళితే.. గోల్కొండ జోన్ డిసిపి జి.చంద్రమోహన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సుమారు 250మంది పోలీసు సిబ్బందితో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ ఆపరేషన్లో 10 సెర్చ్ పార్టీలు,7కట్ ఆఫ్ పార్టీలు,5లిఫ్టింగ్ పార్టీలు మరియు 2హోల్డిం గ్ పాయింట్లు పాల్గొన్నాయి.విదేశీయుల గుర్తింపు ఎఫ్ఆర్ఆర్ఓ హైదరాబాద్ సహాయంతో నిర్వహించిన ఈ తనిఖీల్లో,వీసా గడువు ముగిసినా అక్రమంగా నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన 23మంది విదేశీయులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది.సరైన పత్రాలు లేని 30ద్విచక్ర వాహనాలు,అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న 9 గ్యాస్ సిలిండర్లు(3 పెద్దవి,6 చిన్నవి) నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 53మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నగర శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి



తనిఖీలు కొనసాగుతాయని చట్టవిరుద్ధ కార్య కలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కాలభైరవ స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**అమావాస్య సందర్భంగా ఉప్పల్ బగాయత్ లోని కాల భైరవస్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆస్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాలభైరవ స్వామిని కొలిచిన వారికి అన్ని నెరవేర్చాయని భక్తులు నమ్ముతారని వెల్లడించారు. ఆస్వామి ఆశీస్సులు ఉన్న ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు ఎదిగారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలభైరవ స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి గోదావరి ఇసుక వద్దు..

**ఖర్జీ ఇసుక ముద్దు**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో గోదావరి నుంచి సరఫరా అవుతున్న ఇసుక వల్ల భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాపీ కార్మిక రెండో సంఘం అధ్యక్షులు బాణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కాంట చౌరస్తా వద్ద కార్మికులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వెల్లడిస్తూ ఖర్జీ ప్రాంతం నుంచి ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికులు మాట్లాడుతూ...గోదావరి నది నుంచి వచ్చే ఇసుక మందంగా ఉండడం వల్ల జల్లెడ పడితే ఉపయోగపడే ఇసుక తక్కువగా మిగులుతోందని తెలిపారు.దీంతో నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, కూలీలకు పనిదొరికే అవకాశాలు తగ్గిపోతున్నాయని వాపోయారు.ఇలాంటి పరిస్థితుల్లో తమ జీవనోపాధి కష్టంగా మారిందన్నారు.ఖర్జీ నుంచి ఇసుక సరఫరా జరిగితే పనులు వేగంగా పూర్తవుతాయని, కార్మికులకు కూడా నిరంతరంగా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.తమ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకుని ఖర్జీ నుంచి ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ నిరసనలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను వెల్లడించారు.

## నేను పంచాయతీ సర్పంచ్ గా చేసిన పనులే, మున్సిపల్ చైర్మన్ను చేశాయి,ధరావత్ మోహన్ నాయక్

**నేను నాయకుడిగా కాదు సేవకుడిగా అభివృద్ధి చేస్తా..**



**ఖమ్మం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు నివాస గృహంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మరియు పాలకమండలి, మున్సిపాలిటీ సీనియర్ నాయకుల సమక్షంలో మున్సిపాలిటీ అభివృద్ధి పనుల గురించి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిశా నిర్దేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాట్లాడుతూ కల్లూరులో ఉన్న మున్సిపాలిటీ ఓటర్లు ఎంతో నమ్మకంతో మీకు మున్సిపాలిటీ పాలన విధానాల్ని అప్పగించారు.మీరు వారి నమ్మకాన్ని వమ్ము చేయాలని మున్సిపాలిటీ ప్రజలు మీపై పెట్టుకున్న కోరికలను అభివృద్ధి రూపంలో చూపించాలని తెలియజేశారు.మున్సిపాల్ చైర్మన్ దారావత్ మోహన్ మాట్లాడుతూ. నేను నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ..ప్రజాసేవ చేసుకుంటూ మండలంలోని హనుమాతండా గ్రామపంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాను,కల్లూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ నాయకులకు,మున్సిపాలిటీ ప్రజలకు హామీ ఇచ్చారు, నేను తెలియక తప్పు చేస్తే మీరు నా ముందుండి దిశా నిర్దేశించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులకు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి వస్తే నా ద్వారా అయితే పూర్తి చేస్తాను,లేకుంటే సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్తాను అక్కడ సమస్య పూర్తి కాకుంటే, మన మంత్రి పొంగిలేటి శీనన్న దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు,బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో విమర్శలు సరి అయినవి కావు ఉద్యోగులపై ఆపనిందలే వేయటం సరి అయిన పద్ధతి కాదు,మీరు సీనియర్లు రెండు పర్యాయాలు ఉన్నత పదవులు స్వీకరించి ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమాలలో మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులు,వైస్ చైర్మన్,శీలం కోటేశ్వరి,ఏఎంసి చైర్మన్, భాగం నీరజచౌదరి మరియు మైనార్టీ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు




**ఉప్పల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలమేరకు మంగళవారం మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుక ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్ కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ,రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన దూరదృష్టిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,పాలకూరి శ్రీకాంత్,సురం శంకర్ చాంద్ పాషా,కొప్పు నర్సింగ్ రావు,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,శంకర్ తుట్ నరసింహ,అలె రమేష్, మనీష్ సాగర్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ శ్రీకాంత్ గౌడ్,సమీర్,సాలార్,చేగూరి శ్రీను నవీన్ మహేందర్,రవి,దండు సంతోష్, లడ్డు ప్రేమ్ వంశీ వెంకటేష్ జంగయ్య ,నందు మహిళా సోదరీమణులు సంధ్య,లక్ష్మి కుర్నా, రాధమ్మ మంజుల సబితా తదితరులు అధిక సంఖ్యా లో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువనేత రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి,డిక్షనరీల పంపిణీ




**ఉప్పల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జననేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా 72వ సంవత్సరంలో అడుపెట్టిన సందర్భంగా కాప్రా డివిజన్ గాంధీనగర్ లో యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు క్రీడా సామాగ్రి,తెలుగు, హిందీ,ఇంగ్లీష్ డిక్షనరీలు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగునూరి మహేష్,కొప్పుల కుమార్,కంటెస్టెడ్ కార్పొరేటర్ గూడా ఇంద్రయ్య,రాజుగౌడ్,సురేష్ నాయక్ పాల్గొనటం జరిగింది ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ బాపు చావు నోట్లో తలా పెట్టి తెలంగాణ రాష్ట్రనీ సాధించి రాష్ట్ర అబివృద్దికి పాటు బడి తెలంగాణ తల్లీ ఋణం తీర్చుకున్న తెలంగాణ ముద్దు బిడ్డ దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర కళా నెరవేర్చిన మహనీయుడు అని,పసి బిడ్డ నుండి పండు ముసలి వరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి భారత దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి మరియు ఆర్థికంగా నిలబెట్టిన గొప్ప దర్శినేయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పండ్ల పంపిణి..**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమ సారథి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 72వ పుట్టిన రోజును పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గంలోని లక్ష్మినగర్ లో గల కార్వాన్ డివిజల్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఠాకూర్ జీవన్ సింగ్,సీనియర్ నేతలు హాజరై భారీ కేక్ను కట్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఒక ఉద్యమ చరిత్రను సృష్టించి,ఆ చరిత్రకే చిరునామాగా మారి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అనికొనియాడారు. ఆయన నోరు విప్పితే అక్షరాలు తూటాలై పేలుతాయిని ఆయన మాట్లాడిటే సాహిత్యం పరవళ్లు తొక్కుతుందన్నారు. ముళ్ళ కంచెలను దాటే మేధస్సు శత్రువును సైతం మెప్పించే రాజనీతిజ్ఞత ఆయన సొంతం అని,చరిత్రను చదివేవాళ్లు కొందరైతే చరిత్రను తిరగరాసేవాళ్లు మరి కొందరు ఆయనే కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు జగ్జీవన్ దుర్గారాజు,ఆడెపు కనకరాజు నామని రాజు రంగారెడ్డి,అంబటి శ్రీనివాస్,లక్ పతి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**ఉప్పల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ 72వ జన్మదినాన్ని చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తా, చిల్కానగర్ చౌరస్తాలో అంగరంగ వైభవంగా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల మధ్య చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసి, బాణా సంచార కాల్చి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం సీనియర్ నాయకులు జల్లి మోహన్ శానిటేషన్ డిపార్ట్మెంట్ వారికి బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో మామిడిగట్టు గ్రామంలో వెలుగుల హారం..



**మందమర్రి,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మండలంలోని మామిడి గట్టు గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ తో రాత్రివేళ కొత్త శోభను సంతరించుకుంది. మంగళవారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా బిగించిన సెంట్రల్ లైట్లను గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య-సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లోని బల్బులు కాలి పోవడంతో గ్రామంలో రాత్రి వేళ వీధిదీపాలు పనిచేయక చిమ్మ చీకటి నెలకొంటుందని, తద్వారా గ్రామస్తులు ఇళ్ల నుండి బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని వారి ఇబ్బందులను తొలగించేందుకు సెంట్రల్ లైటింగ్ లో పాడైన బల్బుల స్థానంలో నూతన బల్బులను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు చీకట్లో దాగి జరిగే అక్రమాలు కూడా తగ్గుతాయని భావిస్తున్నమని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారునికి సన్మానం..

**యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నుండి అంతర్జాతీయ స్థాయికి..**

**సన్మానించిన మై భారత్ మేర యువ భారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి**




**రామాయంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మై భారత్ యువ భారత్ క్రీడల అభివృద్ధి యువజన అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన నిజాంపేట రామాయంపేట ఉమ్మడి మండలానికి చెందిన అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు అంకిత్ నాయక్ యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అకాడమీ ద్వారా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు శాలువ కప్పి మెమోటా అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ...40 సంవత్సరాలుగా క్రీడలకు ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చేసే ఈసంస్థ ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఫుట్బాల్ క్రీడాకారులు చేరుకోవడం తమ శ్రమకు ఫలితం అని ఆయన అన్నారు. ఇది ఎంతో సంతోషకరమైన సన్నివేశమని ఆయన తెలిపారు. అంకిత నాయక్ అనేక ఫుట్బాల్ క్లబ్బుల్లో పాడేమీ కాకుండా జాతీయ స్థాయికి ఎన్నిక కావడం భూటాన్ నేపాల్ దేశాల్లో అండర్ 16లో అంతర్జాతీయ ఆడం జరిగిందని తెలిపారు. అతనికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందు ముందు కావాల్సిన సౌకర్యాలు అందిస్తామని ఆయన తెలిపారు.

## ఎల్లవేళలా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశాను....



**నర్సాపూర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి వనముల బుచ్చేష్ యాదవ్ కౌన్సిలర్ గా ఎన్నికై మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా పదవికి ఎన్నికైనాడు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...నా పైన నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని,అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## కామారెడ్డి హైవేపై కారు దగ్ధం..



**సదాశివనగర్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామం సమీపంలో నేషనల్ హైవే 44 పైన కామారెడ్డి నుండి నిజామాబాద్ వెళుతున్న కారు అదుపు తప్పి కంటైనర్ నీ డీకొనడంతో కారు పూర్తిగా దగ్ధం అయింది. అదృష్టవశాత్తు కారులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. స్థానికులు ఫైర్ సిబ్బందికి,పోలీస్ అధికారులకు సమాచారం అందచేశారు మంటలు అదుపు చేయడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మేడ్చల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను,62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా,తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని బిఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు.మేడ్చల్ చెక్ పోస్ట్ లోని ఇండస్ట్రియల్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ... రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారని తెలిపారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన,అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించింది.





నిజం నిప్పులాంటిది, అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూస్తే దాగదు.కేసీఆర్ సాధించిన ప్రగతి కేంద్రం ప్రకటించిన ఆర్థిక సర్వే నివేదికలతోనే స్పష్టమైంది.ఇప్పటికే కాగ్ రిపోర్ట్, నీతి ఆయోగ్‌తో పాటు అంతర్జాతీయ సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని గుర్తించాయని అన్నారు. కేసీఆర్ పాలనపై దుష్ప్రచారం చేసే రాజకీయ నేతలు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణి ఇంజన్ వాల్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ నరసింహచారి షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్,పెయింటర్స్ అసోసియేషన్ మేడ్చల్ బిఆర్ టియు అధ్యక్షులు సుధాకర్, డబిల్యూర్ బిఆర్ టియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ గోపాల్ వెంకటేశ్వరరావు, సుదర్శన్ భీమునాయుడు నరేష్,స్మరన్ కుమార్,జయజ్యోతి లంక ఎర్రయ్య,కార్మికులు పాల్గొన్నారు.

# సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన



చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా..
కదం తొక్కిన కలం కార్మికులు





**మంచిర్యాల,ఫిబ్రవరి17(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహాపత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాలశాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)ఇచ్చిన“ఛలో సమాచార భవన్“ పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న,మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న,మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి 44వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆపద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి,నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని,ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ,శ్రీ కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ కె.పాండురంగారావు, పద్మనాభరావు,యర్రమిల్లి రామారావు హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్,శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం సంతోష్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం గడ్డమీది అశోక్ నాయకులు డప్పు రామస్వామి శంకర్ శివకుమార్ సంజీవ్ కుమార్, మంజులారెడ్డి సౌభాగ్యవతి సుష్మిత శివపార్వతి సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య హరిప్రసాద్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్,స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్ యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు,నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య,జీడిమట్ల రవీందర్ నాగయ్య పరమేష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐఅండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## కత్తితో దాడి చేసి భర్తను హతమార్చిన భార్య



**మందమర్రి,ఫిబ్రవరి17(సూర్యరేఖ):** ఆర్థిక కలహాల నేపథ్యంలో భర్తపై ఆగ్రహంతో భార్య కత్తితో దాడి చేసి హతమార్చిన ఘటన పట్టణంలోని శాంతినగర్ లో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ఎండీ మోయిన్ (42) డ్రైవర్ గా పని చేస్తున్నాడు.10 సంవత్సరాల క్రితం చుక్కల అవంతిని మతాంతర వివాహం చేసుకోగా వీరిద్దరి మధ్య తరచూ ఆర్థిక లావాదేవీల విషయంలో చాలా రోజుల నుండి గొడవ జరుగుతుంది.ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారు జామున మృతుని భార్య అవంతి తన భర్త మెడపై కత్తితో పలుమార్లు దాడి చేయడంతో బాధితునికి తీవ్ర రక్తస్రావమైంది.దాడి ఘటన సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సై జి నరేష్ ఘటన స్థలానికి చేరుకొని కొన ఊపిరితో ఉన్న బాధితుడిని 108 అంబులెన్స్ సహాయంతో మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు.మృతుడి తల్లి ఎండి ఫైజియా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి నరేష్ తెలిపారు.

## నూతన మజీద్ ను ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్



**అందోల్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ) :** జహీరాబాద్ లో నూతన మజీద్ ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు.మజీద్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొని మజీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మైనార్టీ యువ నాయకులు రాయికోడ్ మక్షుద్,మాటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్షుద్,జహీరాబాద్ మైనార్టీ పెద్దలు,సోదరులు పాల్గొని మజీద్ నిర్మాణం దాత జావీద్ ను ఘనంగా రాయికోడ్ మండలం యువ మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు.జెజె కన్స్ట్రక్షన్ ఓనర్ అయిన జావిద్ ను మైనారిటీ సోదరులు,రాయపాడు మండలం మైనార్టీ యువ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మైనార్టీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు




**వెల్దుర్తి,ఫిబ్రవరి17(సూర్యరేఖ) :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బస్టాండ్ చౌరస్తా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు ను మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన కట్ కట్ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**టేక్మాల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎలకుర్తి గ్రామ పంచాయితీలోని బీఆర్ఎస్ కార్యకర్తలు శేరిపల్లి గ్రామ కూడలి వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్వాన్ నియోజకవర్గం నుంచి జాగృతిలోకి భారీ చేరికలు



**నాంపల్లి,ఫిబ్రవరి17 (సూర్యరేఖ) :** తెలంగాణ జాగృతిలోకి కార్వాన్ నియోజక వర్గం నుంచి భారీ చేరికలు జరగనున్నాయని తెలంగాణ జాగృతి కార్వన్ నియోజరవర్గ ఇంచార్జి కావురి వెంకటేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కావూరి వెంకటేష్ మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొని,పోరాట యోధుడు కేసీఆర్ ఇచ్చిన పిలుపును ఆచరించి,పాటించి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత 10 సంత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగడం జరిగిందన్నారు.ఆయన పార్టీలో సరియైన గుర్తింపు గాని ఎలాంటి పదవులు గాని రాలేదని,క్రింది స్థాయి నాయకులు బిఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.జాగృతి అధ్యక్షురాలు కవిత సీనియర్లకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.అంధుకే త్వరలో జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో కార్వాన్ నియోజకవర్గం నుంచి భారీ చేరికలు ఉంటాయన్నారు.వీరిని జాగృతి అధ్యక్షురాలు కవిత స్వయంగా కండువా కప్పి పార్టి లోకి ఆహ్వానించనున్నారని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో.. బీఆర్ఎస్ దే నైతిక విజయం

బెదిరించి,బ్లాక్ మెయిల్ చేసి ...మున్సిపాలిటీ లను బలవంతంగా కైవసం చేసుకున్నారు..
రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో నైతికంగా బిఆర్ఎస్ గెలిచింది.
12వార్డుల్లో మెజార్టీ ఓట్లు బిఆర్ఎస్ వే..ప్రతిపక్షంలో ఉన్నా..ప్రజల తరపున పోరాడుతూనే ఉంటాం..
అధికార పార్టీకి కొమ్ముకాసే అధికారుల ను వదిలిపెట్టం..మున్సిపల్ ఎన్నికల్లో చాలామంది అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారు..
బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు..అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు మాత్రం నమ్మలేదు..
కొన్ని వార్డుల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయాం.. రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్..పల్లె జితేందర్ గౌడ్









**రామాయంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,అందుకోసం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చౌదరి సుప్రభాతరావు అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలో బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలో వీధుల గుండా బైక్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో తాము ఓడిపోయినా,మెజార్టీ వార్డుల్లో ఓట్లు సాధించడం జరిగిందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు మాత్రం బిఆర్ఎస్కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఎలాగు అధికారంలోకి వచ్చామని,అభివృద్ధిని పట్టించుకోకుండా ఉంటే అడుగడుగునా ప్రశ్నిస్తామని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో చాలామంది అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని,అలాగే కొంతమంది పోలీసు అధికారులు కూడా వత్తాసు పలికారని అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు.వచ్చే రెండున్నర ఏళ్ల తర్వాత తమ ప్రభుత్వం వస్తుందని,అది గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.తమ పార్టీ కౌన్సిలర్లు ముగ్గురు ఉన్న 30మందితో సమానమని, బిఆర్ఎస్ లో ఉన్న ప్రతి కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేస్తారని అన్నారు.ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థులు కూడా బాధపడకుండా పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ,ప్రజల మధ్యలో ఉండాలని అన్నారు. అటువంటి వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.కష్టపడ్డ వారికి, ప్రజలకు సేవ చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వని పార్టీకి ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గత పది ఏళ్లు ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ ఒక్కసారిగా కుంటుపడే పరిస్థితికి,వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలు,ప్రజా అభివృద్ధికి పనికిరాని ఉపన్యాసాలు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. రామాయంపేటను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలే అన్నారు.ఈ విషయంలో కావాలని తప్పుడు ఆరోపణలు చేయడంతో పాటు లేనిపోని నిందలు మోపి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలన్నారు.తాజాగా విజయం సాధించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి,కొక్కు ప్రవీణ్,బిఆర్ఎస్ నాయకులు ఎస్.కె అహ్మద్,ఉమా మహేశ్వర్, బాలకృష్ణ శ్రీకాంత్ సాగర్,మాజీ సర్పంచ్ సుభాష్, చిట్టిమల్లి నరేందర్ రెడ్డి,నీల రాజు డేనియల్ రవీందర్,మద్దెల రమేష్ నర్సింగరావు బాలు భానుచందర్,రామ్ కి,దోమకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలు







**జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజ్**
**కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా**
**తెలంగాణ సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు భక్తులను అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు..**
**మెదక్ డిపిఆర్ ఓ రామచంద్రరాజ్**

**కొల్చారం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** ఏడుపాయల వనదుర్గ అమ్మ వారిజాతర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఆహూతులను అలరించాయి.జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా,ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగాయి.జాతర సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.స్థానిక కళాకారులు,విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గీతాలు,కొలాటం వంటి సంప్రదాయ కళారూపాలు ప్రేక్షకుల మదిని ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా యువతుల బృందం ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకర్షించింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రశంసలు అందుకున్నాయి.జాతర ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడుతూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కళాకారులకు సన్మానాలు నిర్వహించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ రామచంద్రరాజ్ మాట్లాడుతూ...నేటి సమాజాన్ని జాగ్రత్తపరిచేవి కలలని కొవులు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని ఇలాంటి కార్యక్రమాలు భక్తి, సంస్కృతిని పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని,వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.జాతర ఉత్సవాలు భక్తి,సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని తెలిపారు. జిల్లా పాలనయంత్రణంగా తరపున భద్రతా చర్యలు తాగునీటి సదుపాయం,పారిశుధ్య ఏర్పాట్లు సమర్థంగా చేపట్టినట్లు భక్తుల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పాజీపల్లిలో సగర సంగం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**రామాయంపేట,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** ఐక్యతకు ప్రతీకగా బంధువుల సమక్షంలో ఏకగ్రీవ నిర్ణయం అల్లాదుర్గం మండలం,అప్పాజీపల్లి గ్రామ ఐక్యతకు నాంది పలుకుతూ అప్పాజీపల్లిలో సగర బంధువులు ఒకే వేదికపై చేరి సగర సంగం నూతన గ్రామ కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. గ్రామ అభ్యున్నతే లక్ష్యంగా,పరస్పర విశ్వాసమే బలం అన్న సంకల్పంతో ఈ ఎన్నికలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడటం విశేషం.. సగర సంగం జిల్లా అధ్యక్షులు సంధిల సాయిలు సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యభావాన్ని చాటారు. సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయగల నాయకత్వాన్ని ఎన్నుకోవాలనే తపన ప్రతి ఒక్కరిలో స్పష్టంగా కనిపించింది.

**నూతన కమిటీ సభ్యులు..**
గ్రామ అధ్యక్షులు జ్ఞానముల నర్సింలు సగర, ఉపాధ్యక్షులు గోబురి లక్ష్మయ్య సగర, ప్రధాన కార్యదర్శి శంకూరి భూమేష్ సగర, కోశాధికారి శంకూరి సుధీర్ కుమార్, సంయుక్త కార్యదర్శి జ్ఞానముల రాజు సగర, కార్యదర్శి గోగురి శీను సగర, సలహాదారు ఆరేళ్ల గురు చరణ్ సగర ఎన్నిక అనంతరం నూతన కమిటీ సభ్యులు భావోద్వేగంగా మాట్లాడుతూ... "మా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి సగర బంధువుకు రుణపడి ఉంటాం..సమాజ గౌరవం, యువత భవిష్యత్తు,గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాం..మాటల్లో కాదుడకార్యాల్లోనే మా నిబద్ధతను చూపిస్తాం"అని హామీ ఇచ్చారు. గ్రామంలో ఐక్యతే శక్తి అన్న సందేశంతో ఈ ఎన్నికలు



ముగియగా,పెద్దల ఆశీర్వాదాలు యువత ఉత్సాహం కలిసివచ్చి కొత్త దిశగా సగర సంగం పయనించబోతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు, గ్రామ పెద్దలు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అప్పాజీపల్లిలో చోటుచేసుకున్న ఈ సంఘటన సమాజ ఐక్యతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**




**కామారెడ్డి,ఫిబ్రవరి17 (సూర్యరేఖ) :** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈఆర్ఓ,ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ..బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని,ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు,ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు,ఏఈఆర్ఓలు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే తీరుపై నిప్పులు చెరిగిన కాంగ్రెస్



**కామారెడ్డి,ఫిబ్రవరి17(సూర్యరేఖ):** కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి.స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు,గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేశారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. షబ్బీర్ అలీ,వారి కుటుంబ సభ్యులు చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేశారు తప్ప,ఎవరినీ బెదిరించి కబ్జాలు చేయలేదన్నారు.షబ్బీర్ అలీ కాలి గోటికి కూడా సరితూగని వ్యక్తివి,నీవు చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలి.మర్యాద తప్పితే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్తారు" అని హెచ్చరించారు.తన విద్యాసంస్థ పక్కన ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టారని,కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయకుండా 30 వేల గజాల భూమిని బెదిరించి 3 వేల గజాలకు తగ్గించలేదా? అని ప్రశ్నించారు.కర్షక్ విద్యాసంస్థల కుంభకోణం: రైతుల బిడ్డల కోసం సేకరించిన 260 ఎకరాల భూమిని అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి దారదత్తం చేసి,ఆ భూములను బ్యాంకులో కుదవపెట్టి రూ.7 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు.

## కారు అద్దాలు పగలగొట్టి ఎనిమిది లక్షలను అపహరించిన దొంగలు.



**కామారెడ్డి,ఫిబ్రవరి17 (సూర్యరేఖ) :** పట్టణంలో సినీ పక్కిలో చోరీ చోటు చేసుకుంది.కారు అద్దాలు పగలగొట్టి 8 లక్షలు దొంగలు అపహరించారు. బిచ్కుంద మండలం ఉజుకుల్ గ్రామానికి చెందిన మాధవరావుకు ఆసుపత్రి అవసరాల కోసం డబ్బులు అవసరమయ్యాయి. దీంతో ఆయన బాన్సువాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో నుంచి ఎనిమిది లక్షలు డ్రా చేశారు.అనంతరం రోడ్డులోని రిలయన్స్ మార్కెట్ వద్ద సరుకులు కొనడానికి వెళ్లి నగదును కారులను ఉంచి షాపింగ్ కి వెళ్ళారు.బ్యాంకు నుంచి ఆయనను గమనిస్తూ రెక్కీ నిర్వహించిన దొంగలు అవకాశం చూసుకొని కారు గ్లాసులు పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు.షాపింగ్ ముగించుకొని కారు వద్దకు వచ్చిన మాధవరావు అద్దాలు పగిలి ఉండడం గమనించి డబ్బులు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న డీఎస్పీ విటల్ రెడ్డి సిఐ శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాల ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మై భారత్ మేర యువభారత్ యువజన అభివృద్ధి కార్యక్రమం

సామాజికంగా యువకులు ముందుకు రావాలి..
మై భారత్ మేర యువ భారత్ అనుసంధానం కావాలి..
జీవన నైపుణ్యాలు కొత్త కొత్త కార్యక్రమాలు స్పోర్ట్స్ మెటీరియల్..
కేంద్ర యువజన క్రీడలు అవగాహన మంతుత్వశాఖ
అందరు పాల్గొనాలి యువకులు చైతన్యం కావాలి..
మెదక్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి




**రామయంపేట్ ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మై భారత్ మేరా యువభారత్ సంస్థ ద్వారా జరిగే యువజన కార్యక్రమాలకు సామాజిక కార్యక్రమాలకు గ్రామలలో అభివృద్ధి కొరకు యువజనులు ముందుకు రావాలని మెదక్ జిల్లా మైభారత్ మేరా యువభారత్ సంస్థ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. రామయంపేట పట్టణంలో మంగళవారం రామాయంపేట నిజాంపేట ఉమ్మడి మండలం స్థానిక జ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువజన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి యువకులే పట్టుకొమ్మలన్నారు. యువతకు నిస్వార్థమైన సేవ అందించడం ముందుంటారు. అన్నారు గ్రామాల్లో జరిగే అనేక కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఆగ్రామం యొక్క యువజనులే ముందుకు రావాలని అన్నారు. కానీ యువజన సంఘాలుగా ఏర్పడి కొన్ని సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న తర్వాత సంఘాలు ఉండకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.అందుకే ప్రతి ఒక్కరికి యువజన సంఘం రిజిస్ట్రేషన్ కాకుండా మై భారత్ యువ భారత్ సంస్థలు పేరు మరియు సంఘం సభ్యులు నమోదు చేసుకోవాలని వారికి ఈ సంస్థ ద్వారా అన్ని రకాల యువజన కార్యక్రమాలు క్రీడా కార్యక్రమాలు క్రీడా సామాగ్రి అందించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్కరు ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఒక ఫారం నింపి అందులో పేర్లు ఫోన్ నెంబర్లు నమోదు చేసి ఇవ్వాలని దాని ద్వారా మై భారత్ మేర యువ భారత్ సభ్యత్వం పొందుతారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కార్యక్రమాల అధికారి కిరణ్ కుమార్ కూడా మాట్లాడుతూ యువజన సంఘాలు సభ్యులు మారిన సంఘాల ఎల్లప్పుడు ఉండాలంటే ఈ సంస్థతో అనుసంధానం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ. యువజ్యోతి క్లబ్ 40 సంవత్సరాలుగా ఇప్పటివరకు కూడా వేల కార్యక్రమాల నిర్వహిస్తూ ఈ సంస్థతో అనుబంధం ఏర్పాటు చేసుకున్నది అన్నారు ప్రతి ఒక్క యువజన సంఘంకు ఈ సంస్థ ద్వారా దేశ నాయకుల పుట్టినరోజులు జిల్లా మరి మండల క్రీడా కార్యక్రమాలు అందించబడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ రవీందర్,స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శశికాంత్,సిద్ధార్థ నాని,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా,ఎంప్యానల్మెంట్ చేయ కుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాలశాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)ఇచ్చిన"ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన చిన్న,మధ్యతరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు కార్యాలయం ప్రవేశద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న,మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్ప టికీ,కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు,వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారం లోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టు లందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయి జ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ,కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థ కంగా మారుతుందని,దీని వల్ల ఎంతో మంది సీని యర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవు తుందని అన్నారు.దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని,ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలు

**సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్1హరి పచౌరి,**
**ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ**





**మందమర్రి,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను త్వరితగతిన పారదర్శకంగా పొందవచ్చని సీ.ఎం. పి.ఎఫ్ రీజినల్ కమిషనర్1హరి పచౌరి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,లు స్పష్టం చేశారు.ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...సీ.ఎం.పి.ఎఫ్,పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు.అలాగే కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లైయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకువచ్చామని తెలిపారు.బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైముల ను సెటిల్ చేస్తున్నామని అన్నారు. ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నా మని అందులో భాగంగానే జాప్యం లేకుండా పెన్షన్,సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 118రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ (ఫార్మర్ & సర్వైవర్) సెటిల్మెంట్ కాపీలను సంబంధిత అధికారులకు సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్01 హరి పచౌరి అందచేశారు.ఈ సంద ర్భంగా ఫిబ్రవరి నెలలో పదవీ విరమణ చేయ బోతున్న సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్-01హరి పచౌరీను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,ఏఐటీయూసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,డీజీఎం పర్సనల్ అశోక్,సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ అధికారులు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కే.తిరుపతి కాంట్రాక్ట్ ఉద్యోగి కి 2023నుండి పరిష్కారం కావాల్సిన పి.ఎఫ్ పెన్షన్ డబ్బులను ప్రయాస్ సి-కేర్ పోర్టల్ ద్వారా తక్షణమే పరిష్కరించి అతనికి తన అకౌంట్ లో జమచేయడం చేయడంతో ఆ ఉద్యోగి ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచాడు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, మందమర్రి ఏరియా డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, రీజినల్ కమిషనర్02 గోవర్ధన్,సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ,అన్ని గనుల సంక్షేమ అధికారులు,సీఎం పిఎఫ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల కౌన్సిలర్ చాకరిమెట్లలో ప్రత్యేక పూజలు..



**శివంపేట,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** సోంపేట మండలంలోని చిన్న గొట్టి ముక్కుల గ్రామ శివారులో చాకరిమెట్లలో వెలిసిన శ్రీసహకార ఆంజనేయ స్వామి మరియు శ్రీసీతారా ముల ఆంజనేయస్వామి ఆలయాని గుమ్మడిదల కాంగ్రెస్ కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడ్డి కౌన్సిలర్ గా గెలిచి స్వామివారికి మొక్కు చెల్లించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి దయతో కౌన్సిలర్ గా గెలిచాను గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఉపాధ్యాయుల సాధనకై తప్పకుండా కృషి చేస్తాం...





**కొల్చారం,ఫిబ్రవరి17(సూర్యరేఖ) :** మెదక్ జిల్లా తపస్ కార్యవర్గంలో కొల్చారం మండల ఉపాధ్యాయులకు స్థానం లభించింది.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న రేవ శ్రీధర్ రెడ్డి తపస్ ఉపాధ్యక్షులుగా,అప్పాజీపల్లి యుపిఎస్ లో పనిచేస్తున్న ఎస్ భాగ్య జిల్లా కార్యదర్శిగా,తపస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో పనిచేస్తున్న ఏ శోభారాణి నియమితులయ్యారు.తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషి చేస్తామన్నారు.

## రాయికల్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,లను కుటుంబీకులు శాలువాలతో సత్కరించారు



**రాయికల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డిని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములో పూలమాలలు వేసి సాల్వాలతో సత్కరించారు.పాలడుగు సుభాష్ రెడ్డి ఈ సందర్భంగా కుటుంబీకులు మాట్లాడుతూ... మొట్ట మొదటిసారిగా మా కుటుంబం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన మా సౌజన్యాఅని, పెద్దబాపు సుభాష్ అన్నారు.మా తమ్ముని కూతురైన సౌజన్య శ్రీధర్ రెడ్డి,లు రాయికల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలని అందరికీ తనకు ఓటు వేసిన వేయకున్నా అందరు మన వారు అనుకొని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలని,అలాగే చైర్పర్సన్ కట్కం రవీందర్,కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద బాపు పాలడుగు రామ్ రెడ్డి, రంజిత్ రెడ్డి,శ్వేత విజయకేతన్ హైమాసుభాష్ రెడ్డి, లింగారెడ్డి తురుగా లత లక్ష్మీరామిరెడ్డి శారద లింగ రెడ్డి పాలడుగు కుటుంబ సభ్యులు హాజరయ్యారు

## ఇటిక్యాలలో పదవ తరగతి 100శాతం ఫలితాలు సాధించాలి..

**సాయంత్రం ప్రత్యేక తరగతులను పరిశీలించిన సర్పంచ్ నీరటి శ్రీనివాస్..**



**రాయికల్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు.సాయంత్రం ప్రత్యేక తరగతులను సర్పంచ్,మాజీ ఎంపిపి,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరంతరం పాఠశలకు హాజరు కావాలని చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని పాఠశాలకు మీకేమైనా అవసరాలు ఉంటే గ్రామ సర్పంచ్ గా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,పదవ వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని,పై చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,పాఠశాల హిందీ ఉపాధ్యా యులు, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లాశాఖ అధ్యక్షులు వేల్పుల స్వామియాదవ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన కొల్చారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు







**కెసిఆర్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..**
**మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువ నాయకుడు తుంకులపల్లి సంతోష్ రావు**

**కొల్చారం,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** తెలంగాణ స్వప్నాన్ని రాష్ట్రంగా మలిచిన నాయకుడు పోరాటం నుంచి పాలన వరకు సంకల్పాన్ని శాసనంగా నిలబెట్టిన మహాసాధకుడు.. గులాబీ దళపతి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరిశంకర్ గుప్త,మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్లు అన్నారు.మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం వద్ద కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.అనంతరం ప్రభుత్వ దవాఖాన,కస్తూర్బాగాంధీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో పండ్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. అభివృద్ధి సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,దేశ రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు.దేశ ప్రజలందరికీ కేసీఆర్ సంక్షేమం సేవలు కావాలని అన్నారు.ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి సర్పంచులు స్వామి,ఆంజనేయులు, మహేష్ విజయ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరంట్ రాజాగౌడ్ పూలెబోయిన మల్లేశం రమణ గోదావరి ప్రవీణ్ కుమార్ సందీప్ బాగారెడ్డి ధనరాజ్ గౌరీ శంకర్,కాశీనాథ్,సిద్ధు,సురేష్ గౌడ్ మురళి శ్రీకాంత్ భాగయ్య శంకర్ భాస్కర్ గ్యాస్ కృష్ణ ఆర్కేలా నాగయ్య,ఆశన్నగారి కిష్టయ్య కోరాంపల్లి గోపి ఆశమ్మోళ్ల సత్తెనారి దుర్గాప్రసాద్ గౌడ్ పాండ్ర వెంకటేశం పంతులు శీను సోమ నర్సిముహులు ఎండుగుల కృష్ణ షౌకత్ తదితరులు పాల్గొన్నారు

# షబ్బీర్ అలికి సవాల్ విసిరిన కె.వి.ఆర్.

**కామారెడ్డి,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామని షబ్బీర్ అలీ బయటకు రావాలని కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి సవాల్ విసిరారు.ఆయన మంగళ వారం మీడియా సమావేశం నిర్వహించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలికి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కె.వి.ఆర్ మాట్లాడుతూ. తనపై అవినీతి ఆరోపణలు చేసిన ముసలి నక్క షబ్బీర్ అలీ అని వాక్యానించారు.వయసుకు గౌరవం ఇచ్చి ఇన్నాళ్లు ఏమీ అనకుండా ఊరుకున్నానని, అనవసరంగా తన జోలికి వస్తే చరిత్ర మొత్తం బయటపెడతానని హెచ్చరించారు. దొంగ కలపా దొంగ సారాయి అమ్ముకున్న చరిత్ర 1989 కంటే ముందు ఆయన ఆస్తులు1994 వచ్చిసరికి ఎలా పెరిగాయని ప్రశ్నించారు. 1989లో ఊరురా తిరిగి ప్రజలకు సేవ చేసి గెలవలేదని అన్నారు ఆయనకు తొమ్మిది సార్లు అవకాశం ఇస్తే1989,2004లో మాత్రమే గెలిచారని ఎద్దేవా చేశారు.2009లో ఎల్లారెడ్డి వెళ్లి షబ్బీర్ అలీ ఓటమి పాలయ్యారని మొన్న నిజామాబాద్ వెళ్లి కూడా ఓడిపోయారని కెవిఆర్ గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికి ఎలక్షన్ అంటే ఖర్చులని ఆయనకు మాత్రం ఎలక్షన్ అంటే కలెక్షన్ అని ఎద్దేవా చేశారు. ఐదంతస్తుల భవనం అనుమతి లేకుండా కట్టారని, ఫైర్ ఇంజన్ కూడా ఇంటి చుట్టూ తిరిగే పరిస్థితి లేదని అన్నారు. ఆయనకు హిందీ తప్ప తెలుగు సరిగా రాదని ఇంగ్లీష్ అయితే అసలు రాదని అన్నారు. కామా రెడ్డికి పట్టిన శని ఆయన అని వాక్యానించారు ఎమ్మెల్సీ టికెట్ విషయంలో డబ్బులు ఎవరిచ్చారు.ఎక్కడ ఇచ్చారు చెప్పిరాలి చెప్పాలని డిమాండ్ చేశారు.తాను ఎక్కడికైనా వస్తానని ఆయన తన భార్య పిల్లలను తీసుకొని రావాలని సవాల్ విసిరారు.డిగ్రీ కళాశాలకు సంబంధించి ఒక గజం భూమి తాము అమ్ముకున్నామని,తేలిన గుండు గీయించుకొని మీసం లేకుండా తిరుగుతానని కెవిఆర్ అన్నారు. అరోరా కాలేజీ దోస్తులు ఎవరో ధర్నా చేయించింది. ఎవరో అందరికీ తెలుసు అన్నారు. షబ్బీర్ అలీ చేసిన ఆరోపణలపై మసీదు ఎక్కాలని అన్నారు.కేఆర్ రాజిరెడ్డి భూములు కబ్జాలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని విమర్శించారు.ఆ భూములు ఎలా తక్కుతాయో చూస్తానని సవాలు చేశారు.కైలా శ్రీనివాస్ నుంచి మొదలుకొని మామిళ్ల లక్ష్మి పిప్పిరి సుష్మ గడ్డం ఇందుప్రియ వరకు చైర్మన్ పదవులు ఇవ్వడానికి డబ్బులు తీసుకున్న చరిత్ర షబ్బీర్ అలిదని ఆరోపించారు. ప్రస్తుతం ఇప్ప ఉమారాణి బలైంది అన్నారు.చైర్మన్ నెట్టు జాహ్నవిని పదవి నుంచి దింపేందుకు ఏం చేశారో తెలుసా అన్నారు. షబ్బీర్ అలికి సరైన మొగోళ్ళము నేను మదన్మోహన్ రావు రావేనని తెలిపారు. హైదరాబాదులో 100 కోట్ల స్కాం చేసిన షబ్బీర్ అలీ దొంగల నాయకుడు అన్నారు. ఇలాంటి దొంగను పక్కన పెట్టుకోదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పినట్టు గుర్తు చేశారు. తాను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లాంటి మెతక మనిషిని కాదని,ఎక్కడికి వస్తావురా చూసుకుందాం అని అన్నారు.ఇకపై షబ్బీర్ అలీ ఆగడాలు సాగనివ్వను ఆయనకు ఏ అధికారి సపోర్ట్ చేస్తాడో చూస్తానని ఎమ్మెల్యే కె.వి.ఆర్ అన్నారు.అన్ని గ్రామాలకు తిరుగుతానని ఎవరు



అడ్డు వస్తారు చూస్తానని అన్నారు.ఇకనుంచి యుద్ధమేనని ఎంతమంది వస్తారో చూస్తానని అన్నారు.షబ్బీర్ అలీ కొడుకు వాళ్ళు చేసే దందాలు కబ్జాలన్నీ బయటకు తీస్తానని హెచ్చరించారు.తన విషయంలో ఇప్పటిదాకా పోలీసులకు ఎలాంటి పని లేదని ఇకపై ఉరుకులు పరుగులు పెడతారన్నారు.తనను ప్రజలు విస్మరించిన రోజు ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు.షబ్బీర్ అలీ పీఏగా చెప్పుకునే శాబాజ్ ఎవరని ప్రశ్నించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడానికి ఎంతెంత తీసుకున్నారు. శాభాష్ ఫోన్ పే చెక్ చేస్తే మొత్తం బయటపడుతుందని అన్నారు. ఎవరెవరు దగ్గర ఎంత తీసుకున్నారో మొత్తం ఇచ్చేయాలని లేకపోతే కామారెడ్డిలో మరొక ప్రజా దర్బార్ మొదలవుతుందని హెచ్చరించారు.అమృత స్కీం రైల్వే స్టేషన్ నిధులు కాకుండా తాను కామారెడ్డికి 100 కోట్లు తెచ్చానని, కానీ ఎక్కడ కూడా చెప్పుకోలేదని చెప్తే అధికారులను ఇబ్బందులకు గురి చేస్తారని ఆగిపోయానని అన్నారు ఇందిరాచౌక్ లో ఇందిరాగాంధీ విగ్రహం పెట్టేందుకు కూడా 20లక్షలు వసూలు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు మీడియా సమావేశంలో బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు

# దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన మహోన్నత వ్యక్తి కేసీఆర్







**కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం..**
**కేసీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి..**
**బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కేసీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను హైదర్ గూడ పార్టీ కార్యాలయం డివిజన్ ప్రెసిడెంట్ సి.నరేంద్ర రావు ఆధ్వర్యంలో హైదర్ గూడ బస్టాప్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు. దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.కేసీఆర్ చూపిన బాటలో గ్రామ సీమలను అభివృద్ధి చేసుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి,పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి ధర్మా రెడ్డి కోలన్ సుభాష్ రెడ్డి,వనం శ్రీరామ్ రెడి,రావుల జంగయ్య,నల్లింగ్ అజయ్ కుమార్ శ్రీవర్ధన్ రెడ్డి,కృష్ణ రావు రాంబాబు సుమలత గిరి మధు నగేష్ హరీష్ ప్రీతం సదా టీ.ఉదయ్ రెడ్డి మహేందర్ లక్ష్మణ్ మొహమద్ అశ్వా యది,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సులేమాన్ నగర్ డివిజన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్ ఆకాంక్షించారు.మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సులేమాన్ నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను మహమ్మద్ జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా జరిగాయి.ఈ సందర్భంగా కేసీఆర్ దీర్ఘాయుష్షు,ఆయురారోగ్యాలు,ప్రజలకు నిరంతర సేవ చేయాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.చింతల్‌మెట్ ఎక్స్ రోడ్ ఇంద్రానగర్ హసన్ నగర్,సులేమాన్ నగర్ ప్రాంతాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ అధ్యక్షుడు షేక్ నయీం ఉద్దీన్,మహమ్మద్ హుస్సేన్,వైస్ ప్రెసిడెంట్లు షేక్ అమీర్,రవి కుమార్,జనరల్ సెక్రటరీ అబ్దుల్ రహ్మాన్ మహిళా అధ్యక్షురాలు షాజాదీ బేగం,రాధా,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఇబ్రాహీం,జాయింట్ సెక్రటరీ షేక్ మహబూబ్ సయ్యద్ షానవాజ్ ఇమ్రాన్ పటేల్,షేక్ సయీద్,షేక్ ఇబ్రాహీం,సర్దార్ సంత్ సింగ్ ముక్బాల్ జమ్,నాగేశ్,షైనాజ్ బేగం,ఇతర సీనియర్ బీఆర్ఎస్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సాంబశివరావుకు ఘన స్వాగతం పలికిన సీపీఐ నాయకులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కొత్తగూడెం మేయర్ పీఠాన్ని గెలిపించడంలో అశేషమైన కృషి చేసి పార్టీ ప్రతిష్టను ఆకాశాన్ని తాకే విధంగా ప్రయత్నం చేసిన ధీరుడు కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కునంనేని సాంబశివరావుకు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య ఘనంగా స్వాగతం పలికారు. శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి తెచ్చిన టపాసులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పేల్చి హల్చల్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి,రాష్ట్ర సమితి సభ్యులు టి.రామకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభులింగం,భాతరాజు నరసింహ,శేర్లింగంపల్లి పార్టీ మండల కార్యదర్శి కే చందు యాదవ్ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,గండిపేట మండల కార్యదర్శి ఎస్ మల్లేష్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి కుమార్ ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు తుపాకుల రాములు,నరేష్ నాయక్,సీనియర్ నాయ కులు శంకరయ్య,శంకర్ నాయక్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లో ఏడాదిగా ఆవిష్కరణకు నోచుకోని సర్వాయి పాపన్న విగ్రహం.



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** మొగలు చక్రవర్తులను,గోలకొండ నవాబులను, ఓరుగల్లు భువనగిరి సర్దారులను జమీందారులను జాగీర్దారులను హడలెత్తించిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్నగౌడ్,ఆ మహావీరుని విగ్రహం ఆవిష్కరణకు నోచుకోక ఏడాది కాలంగా ముసుగులోనే మగ్గుతున్న వైనం అందరినీ ఆవేదనకు గురి చేస్తోంది.వివరాల్లోకి వెళితే.. ఏడుగడియల ఏలికగా చరిత్రలో నిలిచిపోయిన సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర భావితరాలకు స్ఫూర్తి నివ్వాలన్న ఆకాంక్షతో రాయికల్ పట్టణ గౌడ సంఘం వారి కోరిక మేరకు,రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత వేముల ప్రభాకర్ గౌడ్ వారి సతీమణి కీశే శ్రీమతి చంద్రభాగ జ్ఞాపకార్థం రాయికల్ పట్టణ గౌడ సంఘానికి దాదాపు నలభై వేల రూపాయలు విలువ గల సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహం బహుకరించారు.కొలనుపాక (జనగామ)లో శిల్పి విట్టల్ గారిచే సిమెంట్ తో తయారు చేయించిన సర్దార్ సర్వాయి పాపన్న 6అడుగుల విగ్రహాన్ని అందించారు.దాన్ని గత సంవత్సరం 2025 ఫిబ్రవరి 17ను గౌడ సంఘ అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్ జాగ్రత్తగా రాయికల్ చేర్చి,ఇటిక్యాల రోడ్ లోని గౌడ సంఘం ఫంక్షన్ హాల్ పక్కన అంతే ఎత్తుగద్దె నిర్మించి గద్దె పై క్రేన్ సహాయంతో విగ్రహాన్ని అమర్చారు. స్థానిక నాయకులు రాష్ట్ర మంత్రుల చేత విగ్రహం ఆవిష్కరణ చేయిద్దామని ముసుగు వేసి ఉంచారు. గత సంవత్సర కాలంగా సర్వాయి పాపన్న విగ్రహం, ఆవిష్కరణ లేకుండా ముసుగులోనే ఉంది.నేటికి ఏడాదిగా ముసుగులోనే బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఉండిపోవడంతో, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా నాయకులు స్పందించి విగ్రహాన్ని ఆవిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# రాజకీయం చెయ్యికానీ రౌడీయిజం చెయ్యకు

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బాల్క సుమన్‌పై కేసులు నమోదు చేయాలి..**
**కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** రాజకీయం చెయ్యి,కానీ రౌడీయిజం చేయడం మానుకోవాలని బాల్క సుమన్ ను ఉద్దేశించి కార్మిక, మైనింగ్ శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ వంశీ కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,లతో కలిసి మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రౌడీయిజానికి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని తీవ్ర స్థాయిలో విమర్శించారు.మా పైన కావాలనే బాల్క సుమన్ దాడులు చేసే వీడియోల్లో స్పష్టంగా ఉందని,బాల్క సుమన్‌పై పోలీసులు వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓడిపోయాననే ఫ్రస్ట్రేషన్ లోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాడని,బాల్క సుమన్ ప్రెస్ మీట్ పెట్టీ మేమే వారి పైన దాడులు చేస్తున్నామని అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో బ్రాహ్మణ స్వీకారం చైర్మన్ ఎన్నికలు జరిగే రోజున తాను మంచిర్యాల ఎంపీ వంశీ కృష్ణ అక్కడకు వెళ్లామని తెలిపారు.ఆ సమయంలో పోలీస్ బందోబస్తు, బ్యారికేడ్లు ఉన్నప్పటికీ బాల్క సుమన్ తమ వాహనంపై ట్రాఫిక్‌కు సంబంధించిన వస్తువులతో దాడి చేశారని ఆరోపించారు.ఈ ఘటనలో ఒక కానిస్టేబుల్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలయ్యాయని తెలిపారు.సెక్షన్ 144 అమల్లో ఉన్నా కావాలనే గుంపులుగా చేరి దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. మున్సిపాలిటీలో తమ కౌన్సిలర్‌పై దాడులు జరిగితేనే తాము బయటకు రావాల్సి వచ్చిందన్నారు.బాల్క సుమన్ ఐదేళ్లు ఎంపీగా, ఐదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశాడని గుర్తుచేస్తూ, గతంలోనూ బెదిరింపులు,ఒత్తిళ్లతో ప్రజాస్వామ్యాన్ని భంగం కలిగించాడని విమర్శించారు. ప్రస్తుతం ఓడిపోయిన ఫ్రస్ట్రేషన్‌తోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాడన్నారు.బాల్క సుమన్ ప్రెస్‌మీట్ పెట్టి తమవైపు నుంచే దాడులు



జరిగాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారని,కానీ దాడులు చేసిన వీడియోలు స్పష్టంగా ఉన్నాయని చెప్పారు.నిజంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయింది బీఆర్ఎస్ హయాంలోనేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం ఇంటి తలుపులు బద్దలు కొట్టిన రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్ దేనని ఆరోపించారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తపై కూడా కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు.బాల్క సుమన్ రౌడీయిజాన్ని మానుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు.

# వృత్తిపరమైన ఒత్తిళ్లలో ఉన్నప్పటికీ, దైవచింతన మనసుకు ప్రశాంతతను ఇస్తుంది

**ప్రింట్ మీడియా వైస్ ప్రెసిడెంట్ గడ్డం శివ కుమార్**
**పోచమ్మ అమ్మవారికి జర్నలిస్ట్ శివ ప్రత్యేక పూజలు..**
**ఆధ్యాత్మిక సేవలో జర్నలిస్ట్ శివ కుటుంబసభ్యులు**

**మేడ్చల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం తెలంగాణ ప్రజల సంప్రదాయం.ఈ క్రమంలోనే ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో గల శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా వృత్తిరిత్యా జర్నలిస్టుగా నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పే జర్నలిస్ట్ శివ, కుటుంబ సభ్యులు భక్తి మార్గంలో నడుస్తూ అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి.





**ఆధ్యాత్మిక సేవలో జర్నలిస్ట్ శివ కుటుంబ సభ్యులు..**
జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడమే కాదు, సమాజ శ్రేయస్సును కోరడమని మేడ్చల్ మండల ప్రింట్ మీడియా వైస్ ప్రెసిడెంట్ గడ్డం శివ కుమార్ మరోసారి నిరూపించారు.అమావాస్య సందర్భంగా ఆలయానికి చేరుకున్నఆయన మంగళవారం వంతు సహకారాన్ని అందిస్తానని మాటిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిళ్లలో ఉన్నప్పటికీ, దైవచింతన మనసుకు ప్రశాంతతను ఇస్తుందని, గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని తెలిపారు. నిరంతరం వార్తల సేకరణలో బిజీగా ఉండే ఒక జర్నలిస్ట్, ఇలా దైవకార్యాల్లో పాలుపంచుకోవడంపై గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.సమాజంలోని అన్యాయాలపై పోరాడటమే కాకుండా,మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించడంలో శివతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి


**మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**మంచిర్యాల,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న,మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ,కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా



జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని,ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, టోల్ గేట్ కు మినహాయింపు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్,నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,బ్రహ్మం,సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

## కార్వాన్ నియోజకవర్గం నుంచి జాగృతిలోకి భారీ చేరికలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** తెలంగాణ జాగృతిలోకి కార్వాన్ నియోజక వర్గం నుంచి భారీ చేరికలు జరగనున్నాయని తెలంగాణ జాగృతి కార్వన్ నియోజరవర్గ ఇంచార్జి కావురి వెంకటేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కావూరి వెంకటేష్ మాట్లాడుతా...ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏంతో చురుకుగా పాల్గొని,పోరాట యోధుడు పూజ్య కెసిఆర్ ఇచ్చిన పిలుపును ఆచరించి పాటించి ఉద్యమంలో పాల్గొని,తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత 10సంత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగడం జరిగిందన్నారు.ఆయన పార్టీలో సరియైన గుర్తింపు గాని, ఎలాంటి పదవులు గాని రాలేదని,క్రింది స్థాయి నాయకులు బిఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. జాగృతి అధ్యక్షురాలు కవిత సీనియర్లకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.అంధుకే త్వరలో జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో కార్వాన్ నియోజకవర్గం నుంచి భారీ చేరికలు ఉంటాయన్నారు.వీరిని జాగృతి అధ్యక్షురాలు కవిత స్వయంగా కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించనున్నారని తెలిపారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కల్వాడ యూత్..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 17(సూర్యరేఖ)** దహేగం మండలం కల్వాడ గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని యూత్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ...కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని,నిండు నూరేళ్లు జీవించాలని రానున్న రోజుల్లో మళ్లీ తెలంగాణకు ముఖ్యమంత్రిగా గెలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో కల్వాడ యూత్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## జేఈఈ మేయిన్స్ లో కొండాపూర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ..



**ధన్వాడ,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** జీ మెయిన్స్ 2026ఫలితాల్లో కొండా పూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వి.శరత్ అత్యుత్తమంగా 87.32,¬ ఽ.నవీన్ 68.54,ఎం.మురళి 60.08 కె.రాజేందర్ 52.67 పర్సంటైల్ తో జీ అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎం.రాజారాం,వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసులు అధ్యాపకులు జి.లక్ష్మయ్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇంకా ఉన్నతంగా ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలంటూ ప్రిన్సిపాల్ రాజారం ఆకాంక్షించారు.

## నూతన మజీద్ ను ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్





**అందోల్,ఫిబ్రవరి17(సూర్యరేఖ)** జహీరాబాద్ లో నూతన మజీద్ ప్రారంభోత్సవనికి ముఖ్యఅతితిగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొని మజీద్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి మైనార్టీ యువ నాయకులు రాయికోడ్ మక్షుద్,మాటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్షుద్, అలాగే జహీరాబాద్ మైనార్టీ పెద్దలు సోదరులు పాల్గొని మజీద్ నిర్మాణం దాత జావీద్,ను ఘనంగా రాయికోడ్ మండలం యువ మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మైనార్టీ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## రామగుండం మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్‌ఐసి ఏజెంట్లు..



**రామగుండం,ఫిబ్రవరి17 (సూర్యరేఖ)** రామగుండం నగర మేయర్ శ్రీమహంకాళి స్వామిని స్థానిక ఎల్‌ఐసి ఏజెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసి ఏజెంట్లు మాట్లాడుతూ... నగర అభివృద్ధికి మేయర్ కృషి చేయాలని ఆకాంక్షించారు.నగర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...నగర సమగ్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎల్‌ఐసి ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,